17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 20 మే 2024 | పేజీలు 8

# జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ..

## కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా పటిష్ట చర్యలు

### జిల్లా నూతన ఎస్పీగా గౌతమి శాలి పదవీ బాధ్యతల స్వీకరణ

**అనంతరం జెఎన్టీయులోని స్ట్రాంగ్‌రూంల భద్రతను పరిశీలించి బలోపేతం చేయాలని ఆదేశాలు జారీ**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ... కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా పటిష్ట చర్యలు చేపడతామని జిల్లా నూతన ఎస్పీ గౌతమిశాలి పేర్కొన్నారు. జిల్లా నూతన ఎస్పీగా ఆమె ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని ఎస్పీ ఛేంబర్లో పదవీ బాధ్యతల స్వీకరించారు. అనంతరం ఎస్పీ కాన్ఫరెన్స్ హాలులో మీడియాతో మాట్లాడారు. జిల్లాలో ప్రశాంత త లోపించకుండా శాంతిభద్రతలను పరిరక్షించడానికి కార్యాచరణ ప్రణాళికలతో ముందుకెళ్తామన్నారు. అన్నివర్గాల ప్రజల సహకారం

04




# కాంట్రాక్టర్‌తో కుమ్మక్కు..!!

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అన్నింట ఆయనకు వాటా

**తిలాపాపం తలా పిడికెడు**

**ఆసుపత్రి వ్యవహారం మూడుముక్కలాట**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విధంగా ఆయుష్మాన్ భారత్ మేనేజ్మెంట్ సిస్టం ప్రకారం అత్యాధునిక మైన కంప్యూటర్లను ఏర్పాటు చేయాలి. వాటిలో కూడా అత్యంత వేగంగా కొనసాగే ఇంటర్నెట్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేయాలి. అందులో విధులు నిర్వహించే సిబ్బంది పెద్ద సంఖ్యలో పూర్తి అర్హతతో కలిగిన వారు ఉండాలని నిబంధనలు ఉన్నాయి. వీటిని అన్నిటిని తుంగలోకి తొక్కి కేవలం కనీస అర్హత లేని వారిని నియమించుకొని కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. పాతకాలం నాటి సిస్టంలను ఏర్పాటు చేసి అవి కూడా ఆసుపత్రికి

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆ ఉన్నతాధికారి కనుసన్నలలో మొత్తం వ్యవహారం మూడు ముక్కలాటగా కొనసాగుతోంది. ఇటీవల నూతన ఓపి కేంద్రాన్ని హడావుడిగా ఏర్పాటు చేశారు. ఆ కేంద్రంలో కనీస సౌకర్యాలు కల్పించకుండా ఎలాంటి నియమ నిబంధనలను పాటించకుండా గతంలో ఉన్న వాటిలోనే నూతనంగా ఏర్పాటు చేశామని మోసం చేశారు. ఇదంతా ఒక తంతు అందులో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వ్యవహారం మొత్తం అక్రమార్జనకు ఆజ్యం పోసేలా కొనసాగుతోందని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

03 పేజీలో



**కమిషనర్‌కు, ప్లానింగ్ ఆర్డీకి స్థానికుల విన్నపాలు**

- 40 అడుగుల రహదారి 8 అడుగులుగా మారిన వైనం
- ప్లానింగ్ నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణం

# రోడ్డునే మింగేస్తున్నారు!

**అనంతపురం, మేజర్ న్యూస్:**

- చర్యలు లేకపోవడంతో కోర్టును ఆశ్రయిస్తున్న స్థానికులు
- అధికారులకు సైతం నోటీసులు.. అయినా చర్యలు శూన్యం

04

అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో విచ్చలవిడిగా అనధికారిక నిర్మాణాలు సాగుతున్నాయి. ఎవరైతే మాకేంటి ? మాకు ఏ భయం లేదు అన్నట్లుగా చిన్న చితక వారిపై ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకుంటూ పలుకుబడి ఉన్న వారిని వదిలేస్తున్నారు. దీని ఫలితం ఆఖరికి నగరంలోని పలు రహదారులు కూడా ఆక్రమణకు గురవుతున్నాయి. అవినీతి నిరోధక శాఖ అధికారులు కూడా నిబంధనలను అమలు చేయని ఈ ప్లానింగ్ అధికారులను ఏమీ చేయలేకపోవడంతో పూర్తిగా వ్యవస్థ గాడి తప్పుతోంది. రెసిడెన్షియల్ అనుమతి తీసుకొని కమర్షియల్‌గా ఒకవైపు నిర్మాణాలు జరుగుతున్నా, అనుమతి ఒకలా నిర్మాణాలు మరోలా, అనధికారిక సెల్లార్లతో విచ్చలవిడిగా నిర్మాణాలు జరుగుతున్నా పట్టించుకునే వారు లేకపోవడంతో అనంతపురం నగరంలో పలుచోట్ల రహదారులు కుంచించుకుపోతున్నాయి. అందుకు ఎన్నో ఉదాహరణలు..

**ఆ ప్రముఖ వైద్యుల అక్రమ సంపాదనంతా అందులోనే...**

**తప్పుడు లెక్కలతో రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయానికి గండి**

# టౌన్ షిప్ (క్రీ) "నల్లధనం"!!



- మేజర్ న్యూస్ చేతిలో ఆ నల్ల ధన ప్రముఖుల చిట్టా
- వంత పాడిన ఓ మాజీ ప్రజాప్రతినిధికి భారీగా ముడుపులు?
- అక్రమార్కుల చిట్టా విప్పేందుకు మేజర్ న్యూస్ సిద్ధం!!
- ఆ స్కీమ్ ప్రతిఫలం అందించేందుకు అధికారులారా మీరు సిద్ధమా?

**ఐటీ, జీఎస్టి శాఖ కళ్లకు గంతలు**

**అహుడా నుండి గోరంత అనుమతి కొండంత నిర్మాణాలు**

తిక్కోడి పెళ్లిలో తిన్నోడు బుద్ధిమంతుడు అన్నట్లుగా కొందరు ప్రభుత్వ ఉన్నతాధికారులు, మాజీ పాలకులు ప్రభుత్వానికి అందగా ఉండాల్సింది పోయి తిన్నింటి వాసాలే లెక్కబెడుతూ అక్రమంగా రూ.కోట్లు సంపాదించుకుంటున్న వారికి వంత పడుతున్నారు. ఒకరికి ఒకలా మరొకరికి మరోలా పన్నులు విధిస్తూ తాము చేసింది, చెప్పిందే పాలన అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.

**అనంతపురం ( అమరావతి), మేజర్ న్యూస్:**

పన్ను వసూళ్ల విషయంలో అందరినీ సమానంగా చూడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ అక్రమంగా లెక్కకుమించి నంతా సంపాదించుకుంటున్న బడా బాబులను వదిలేస్తూ పేద, మధ్య తరగతి కుటుంబాలే తమ టార్గెట్ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని తెలిసింది. పేదవాడి నుండి కూడా ముక్కు పిండి జిఎస్టి రూపంలో వసూలు చేస్తున్న ప్రభుత్వ సంస్థలు బడా బాబుల విషయంలో ఎందుకు సవితి ప్రేమ చూపుతున్నారు, అన్నదానిపై ఎన్నో ఎన్నెన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**మచ్చుకు ఒక ఉదాహరణ తీసుకుంటే...**

అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి అతి సమీపంలో ఓ భారీ అధునాతన టౌన్ షిప్ ఏర్పాటు అవుతోంది. ఈ టౌన్ షిప్ లో ఒక్కొక్క ఫ్లాట్ కు సంబంధించిన భవన సముదాయం రూ. ఒక కోటి. 20 లక్షల నుండి రూ.5 కోట్ల వరకు ఉంటుంది. ఈ టౌన్ షిప్ ఆషామాషీగా 50 ఎకరాల్లో ఏర్పాటు చేసింది కాదండోయ్.. ఏకంగా 110 ఎకరాల్లో ఏర్పాటు అవుతుంది. ఇక్కడ అహుడా నుండి అనుమతి తీసుకున్నది మాత్రం

03

## తాడిపత్రిలో సిట్ అధికారుల తనిఖీలు

- సిట్ దర్యాప్తుతో పోలీసులలో అలజడి
- పట్టణంలో కొనసాగుతున్న 144 సెక్షన్



04

## పేద కుటుంబానికి అండగా నిత్యసురభి..

### పక్షవాతంతో బాధపడుతున్న ఆటో డ్రైవర్ కు ఆర్థిక చేయూత



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం వారి ఆధ్వర్యంలో పేద కుటుంబానికి సాయం అందించారు. అనంతపురం రూరల్ సోములదొడ్డి పంచాయతీ భగత్ సింగ్ నగర్ లో నివసిస్తున్నటువంటి ఆటో డ్రైవర్ నాగరాజుకు ఈ మధ్యనే స్ట్రోక్ రావడం వల్ల పక్షవాతంతో కుడికాలు, కుడి చెయ్యి పని చేయకపోవడం లేదు. ఈ విషయంపై నిత్యసురభి ట్రస్ట్ వారిని సంప్రదించగా తక్షణమే వారి పరిస్థితిని గమనించి ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్ నిర్మలమురళి నగదు పదివేల రూపాయలను వైద్యం కోసం, ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. ట్రస్ట్ సభ్యులు మా అన్న భాస్కర్ వారి సతీమణి శశికళ వారి పెళ్లి రోజును పురస్కరించుకొని ఈ కార్యక్రమమునకు సహకరించారన్నారు. ట్రస్ట్ తరఫున వారికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశామన్నారు. ఆటో నాగరాజు, వారి కుటుంబ సభ్యులు ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో
# ఉచిత కంటి వైద్యం



**తాడపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి రోటరీ క్లబ్ వారిచే శాంతి ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి ఆపరేషన్ల శిబిరము జరిగినది. 61 మంది పేషెంట్లను ఎంపిక చేసి వారిని కంటి ఆపరేషన్ల కొరకు కర్నూలులోని శాంతిరాం ఐ హాస్పిటల్ కు తీసుకొని వెళ్లడం జరిగింది. కంటి ఆపరేషన్లను ముగిసిన అనంతరం తిరిగి తాడిపత్రికి తీసుకుని వస్తారు రోటరీ క్లబ్ అధ్యక్షుడు రమేష్ బాబు తెలిపారు . ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబు మరియు సెక్రటరీ సుబ్రహ్మణ్యం,సంజన, బాలసుబ్రమణ్యం,నవీన్,షాకీర్ భాష,రఫీ,కిషోర్ కుమార్, శివకుమార్ మరియు రోటరీ సభ్యులు,ఇన్నర్ విల్ సిస్టర్స్ పాల్గొన్నారు.

## హిందూ ధర్మ రక్షకులు మనమే కావాలి

### హిందువులంతా ఐక్యంగా ముందు కెళ్లాలి - విహెచ్‌పి దేవరెడ్డిపల్లి రాజేష్

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** హిందువులంతా కలిసికట్టుగా ఏకమై ఐక్యంగా ఉండాలని విశ్వ హిందూ పరిషత్ నాయకులు రామ్మూర్తి, దేవరెడ్డిపల్లి రాజేష్, బజరంగ్దళ్ రవి అన్నారు. కనేకల్ మండల కేంద్రం శ్రీ చైతన్యత దేవాలయము నందు ఆదివారం విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులు అనగా భారతదేశంలో నివసిస్తున్న ప్రజలందరూ హిందువులే అని అన్నారు. హిందువు అనేది మతముకాదు మన జీవిత జీవన విధానం అన్నారు. అఖండ భారత దేశంలో జీవిస్తున్న ప్రజానీకాలు ప్రజలు వివిధ అలవాటులో ఆచారాలతో కట్టుబాట్లతో నివసిస్తూ ఉంటారు వారి కట్టుబాటులని కూడా మనమందరం గౌరవించాలన్నారు. కానీ నేటి తరంలో దేశ విద్రోహ శక్తులు కులాల మీద మతాల మీద మనుషుల మీద విషము కక్కుతూ మన భారతీయ అన్నదమ్ముల్లో లోనే మనకి గొడవలు పెడుతూ అరాచకాలు సృష్టిస్తున్నారన్నారు. గ్రామీణ స్థాయి నుండి విశ్వ హిందూ పరిషత్తు సేవాదళ్ సంఘాలను ఏర్పాటు చేసి భారతీయుల ఐక్యత చాటాలన్నారు. ప్రతి మండలంలోనూ సమితి ఏర్పాటు చేసుకొని ప్రతి వారం ఇంకొకసారి సమావేశం ఏర్పాటు చేసి విశ్వహిందూ పరిషత్తు పెద్దలు చేసిన చూపిన సలహాలను మార్గదర్శలను సమావేశంలో చర్చించి ముందుకెళ్లారన్నారు. యువకుల కోసం భజరంగ్‌దళ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.
హిందూ ధర్మం మన సంస్కృతి సంప్రదాయాలను మన పిల్లలకు ఎలా అలవర్చాలి పెద్దలతో ఎలా నడుచుకోవాలి అన్నదానిపై వ్యవస్థ నిర్మాణం పై శిక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రవి స్వామి, మీసాల రవి, దత్త తిప్పే స్వామి, లిటిల్ ఏంజిల్ శ్రీనివాసులు, వేణు స్వామి, పెరమళ్ళ మురళీకృష్ణ, కళాంజలి, మురళి, పెండేకల్లు నాగరాజు, మంజునాథ, హిందూ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వవిందు సేవా సంఘం కమిటీ ఏర్పాటు చేశారు.



# 23న ఉద్యోగమేళా

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్:**

ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ నేతృత్వంలో ఈ నెల 23వ తేదీన ఉద్యోగమేళాను నిర్వహిస్తున్నట్లు ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వైవి మల్లారెడ్డి తెలిపారు. అమర రాజా సిల్క్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు టైఫాయిడ్ తో కూడిన ఉచిత టెక్నికల్ శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు. నగరంలోని ఉప్పరపల్లి రోడ్డులో ఉన్న ఐఎఫ్ఎస్సి సెంటర్లో ఉద్యోగ మేళా జరుగుతుందన్నారు. పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ పాస్/ఫెయిల్ అయిన వారు అర్హులని తెలిపారు. అభ్యర్థులు 16 ఏళ నుంచి 25 ఏళ్ల లోపు ఉన్న వారు అర్హులని తెలిపారు. ఈ ఉద్యోగ మేళా నందు ఎంపిక కాబడిన నిరుద్యోగ యువతకు అమరరాజా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్, చిత్తూరు నందు ఉచిత హాస్టల్ మరియు భోజన సౌకర్యం కల్పించి, నేషనల్ అప్రెంటిస్ షిప్ ప్రమోషన్ స్కీమ్ (నాప్స్) క్రింద స్టైఫెండ్ తో కూడిన రెండు సంవత్సరముల ఉచిత శిక్షణ ఇవ్వబడును.

**స్టైఫెండ్ వివరములు :**

రూ. 7,500/- నెలకు (మొదటి మూడు నెలలు)
రూ. 11,453/- నెలకు (తరువాత 9 నెలలు)
రూ. 11,653/- నెలకు (చివరి 12 నెలలు)

బాల బాలికలకు వేరువేరు హాస్టల్ వసతి కల్పించబడును.
2 సం॥ల శిక్షణ తదనంతరం సర్టిఫికేట్ కల్పించబడును.
2 సం॥ల శిక్షణ తదనంతరం అమర రాజా గ్రూపు సంస్థల నందు ఉద్యోగ అవకాశములకు సహకారం కల్పించబడును.
మరిన్ని వివరములకు సంప్రదించవలసిన ఫోను నెంబర్లు 90000 24919, 91004 77371, 77807 52418
ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ రెసూమ్ / బయోడేటాతో 23.05.2024వ తేదీన జాబ్ మేళాకు హాజరుకావలెను.
కావున నిరుద్యోగ యువత ఈ ఉద్యోగ అవకాశములను ఉపయోగించుకోవలసినదిగా కోరడమైనది.

## నీటిలో మునిగి బాలుడు మృతి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని చెరువులో ఈతకు వెళ్లి బాలుడు ఇమ్రాన్ (12) మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. నగర శివారులోని ఇందిరానగర్ కు చెందిన బాలుడు తన స్నేహితులతో కలిసి నగర శివారులోని చెరువులో ఈతకు వెళ్లాడు. లోతు అధికంగా ఉన్న ప్రాంతానికి వెళ్లడంతో నీటిలో మునిగి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.

## కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు సిపిఎం పార్టీ ఆఫీసు నందు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు మాట్లాడుతూ కామ్రేడ్ సుందరయ్య నెల్లూరు జిల్లా అలగనపాడు గ్రామంలో 1913 మే 1వ తేదీన జన్మించారు. 1985 మే 19వ తేదీన ఆయన మరణించారు. చిన్న వయస్సు నుండే కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారు. భారతదేశానికి స్వతంత్రం కోసం జరుగుతున్న పోరాటంలో పాల్గొన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న వివక్షతకు, అవమానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారు. అనంతరం కమ్యూనిస్టు పార్టీ పట్ల ఆకర్షితులై గ్రామంలో కుల వివక్షతను వ్యతిరేకిస్తూ, వ్యవసాయ కూలీలకు సంఘం పెట్టి కూలి రేట్లు పెంచాలని, ప్రతి ఒక్కరికి విద్య, వైద్యం, భూమి, ఇల్లు ప్రభుత్వం అందించాలని ఎన్నో ఉద్యమాల పోరాటాలు చేశారు దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతగా వేలాదిమంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలుగా తయారు చేశారు ఆయన ఎమ్మెల్యేగా, ఎంపీగా ఎన్నోసార్లు గెలిచి పార్లమెంటులో ప్రతిపక్ష నేతగా ప్రజా సమస్యలపై పనిచేశారు, ఒక ఎంపీగా ఉంటూ పార్లమెంట్ సమావేశాలకు సైకిల్ పై వెళ్తూ తన నిరా డంబరతను చాటిన నిజాయితీపరుడు తనకున్న మొత్తం ఆస్తిని పార్టీ కోసం ప్రజల కోసం ఖర్చు చేశాడు. అలాగే తనకు పిల్లలు పుడితే ఎక్కడ స్వార్థం ఏర్పడుతుందో అని తన జీవితాన్ని ప్రజల కోసం పార్టీ కోసమే అంకితం చేయాలని భార్యాభర్తలిద్దరూ పిల్లలకాకుండా ఆపరేషన్ చేయించుకున్నారు. అంతటి మహా వ్యక్తి మన సుందరయ్య. అలాగే తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమానికి రథసారథి అయ్యారు. ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొన్నారు ఎక్కువకాలం ప్రజా సమస్యలపై జైలు జీవితం అనుభవించారు. ఇటువంటి నాయకుల అడుగుజాడల్లో నడవాలని వాళ్ళ ఆశయాలు కొనసాగించాలని పార్టీ కార్యకర్తలకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు దాసరి శ్రీనివాసులు, మారుతి ప్రసాద్, సాకే నాగరాజ్, రంగమ్మ, పట్టణ కమిటీ సభ్యులు తిమ్మప్ప, చంద్రశేఖర్, ఓబులేసు, అబ్దుల్లా, సూరి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## బూదగవి సూర్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బూదగవి గ్రామంలో వెలసిన సూర్యనారాయణ స్వామి వారికి ఆదివారం ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామునే ఆలయ అర్చకులు ప్రకాష్ స్వామి ఆదిత్యుని మూలవిరాట్ కు పంచామృతాభిషేకం నిర్వహించి, అనంతరం తైలాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశిష్ట పూజలు శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. సూర్య భగవానుని దర్శనార్థం భక్తాదులు ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి వందలాదిగా తరలివచ్చారు. బూదగవిలో అతి పురాతన దేవాలయంగా పేరొందిన సూర్య దేవాలయంలో ఆదిత్యున్ని ఆదివారం రోజు సూర్యోదయ సమయంలో దర్శించుకుని, స్వామివారికి తైలాభిషేకం నిర్వహించి విశేష పూజలు ఆచరిస్తే ఆయురారోగ్యాలు ప్రాప్తిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అందుకే ప్రతి ఆదివారం బూదగవి సూర్య దేవాలయానికి వందల సంఖ్యలో భక్తులు వచ్చి సూర్య భగవానుని దర్శించుకుంటారు. పక్కనే ఆలయంలో కొలువైన లింగ రూపంలో ఉన్న మహాశివునికి ఆలయ అర్చకులు ఉదయాన్నే రుద్రాభిషేకం, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు స్వామి ఆశీర్వచనాన్ని అందించి, వారికి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

## గుంతకల్లు కోర్టు సూపరింటెండెంట్ బదిలీపై వెళుతున్న సందర్భంగా ఘనంగా సన్మానం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ నందు సూపరిండెంట్‌గా పని చేస్తున్న రామాంజనేయులును గుంతకల్లు నుండి రాయదుర్గం కోర్టుకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా గుంతకల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు యూనిస్ గోపాల్ కృష్ణ, ట్రెజరీ సురేష్, సీనియర్ న్యాయవాదులు బిఎస్ కృష్ణారెడ్డి, భాస్కర్ గౌడ్, సి వెంకటేశ్వర్లు, నాగరాజు, వెంకట్ నాయుడు, సత్యనారాయణ, తిమ్మారెడ్డి, గురు ప్రసాద్, డి సి శేఖర్, పత్తికొండ నాగరాజ్, తిమ్మప్ప, తదితర న్యాయవాదులు రామాంజనేయులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. బదిలీపై వెళుతున్నందుకు బాధతో అతను చేసిన సేవలను చెప్పుకోవడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ మొదటిసారిగా ఘనంగా సన్మానం పొందిన సూపర్డెంట్ రామాంజనేయులకే దక్కిందన్నారు. అంత మంచి వ్యక్తిగా అభివర్ణించారు. సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జి మంజుల పాల్గొనడం జరిగింది.



# టౌన్ షిప్ (కీ) "నల్లధనం"!!

▸▸ మొదటి పేజీ తరువాయి

110విల్లాలకు సంబంధించిన భవన సముదాయాలకు మాత్రమే అని సమాచారం. అయితే నియమ నిబంధనలకు విరుద్ధంగా ఆ విల్లాలో మరిన్ని భవంతులను, కమర్షియల్ కాంప్లెక్స్ లు ఏర్పాటు చేస్తూ కొందరి వ్యక్తిగత ఆదాయమే పరమావధిగా ఇక్కడ వ్యవహారం నడుస్తుందని తెలిసింది.

**నల్లధనం "కీ" కేరాఫ్ ఆ విల్లా!**

అనంతనగరంలోని పలువురు ప్రముఖులు, ప్రముఖ వైద్యులు, వీరే కాక జిల్లా నలుమూలలకు చెందిన పలువురు ఉన్నత అధికారులు అక్రమంగా ఆర్జించిన ఆ అక్రమ సొమ్మును అదే ప్రభుత్వానికి ఎలాంటి లెక్క చూపని ఆ నల్లధనాన్ని ఆ టౌన్ షిప్ లోని విల్లాలలో పెట్టినట్లుగా పక్కా విశ్వసనీయ సమాచారం. ఆఖరికి కోవిడ్ సమయంలో ఒకవైపు ప్రజలు ప్రాణ భయంతో తల్లడిల్లుతున్న ఆ సమయంలో కూడా జిల్లాలోని కొందరు ప్రముఖ వైద్యులు అడ్డంగా సంపాదించేసి ఆ నల్లధనాన్ని ఆ టౌన్ షిప్ లో పెట్టినట్లుగా సమాచారం. అయితే ఇక్కడ వారి వారి పేరిట టౌన్షిప్ లోని ఆయా విల్లాలు రిజిస్ట్రేషన్ ఎలా జరిగింది అన్నదే మీ అనుమానం కదా? వీరు ఏకంగా రిజిస్ట్రేషన్ సమయంలో టౌన్షిప్ లోని ఆ విల్లాకు చెందిన అసలు విలువ చూపకుండా అరకొరగతో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు కూడా మామూళ్ల అందజేసి మమ అనిపించారని తెలిసింది.

**రెండేళ్ల కిందట జారీ అయిన ఆ జీఎస్టీ నోటీసులు ఎక్కడ? చర్యలేంటి ?**

అక్కడి ఆ టౌన్ షిప్ లోని ఆ విల్లాలే ఓ అక్రమం అంటూ ఇందులో భారీగా నల్లధనం రూ.కోట్లల్లో చేరింది అంటూ కనీసం ప్రభుత్వానికి చెల్లించాల్సిన జీఎస్టీ కూడా ఎగనామం పెట్టారని ఆ శాఖ ఏకంగా గత రెండేళ్ల కిందట నోటీసులు కూడా జారీ చేసిందని తెలిసింది. అయితే ఆ నోటీసులు జారికే పరిమితం అయ్యాయా? లేక ఆ శాఖ అధికారులకు భారీగా ముడుపులు అందజేశారా అన్న విషయంపై సమాధానం కరువై అంతు చిక్కడం లేదు. ఆ బడా బాబుల నల్లధనం బట్టబయలుపై "మేజర్ న్యూస్" సిద్ధం చర్యలకు మీరు సిద్ధమా? దాదాపు రూ. 100 కోట్ల వరకు నల్లధనం ఆ టౌన్ షిప్ కు చేరుకుంది. ఇందులో ఎవరెవరు నగర ప్రముఖులు, జిల్లాకు చెందిన వారు ఉన్నారు. ఆదాయపు పన్ను శాఖ ఎందుకు అటువైపు దృష్టి పెట్టలేదు. జీఎస్టి శాఖ ఎందుకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంది. లాంటి వివరాలతో పాటు అక్రమ సంపాదనను ఆ టౌన్ షిప్ విల్లాలో పెట్టిన ఆ వైద్యుల ( ఎ టూ జడ్ వరకు సీరియల్ గా పేర్లతోపాటు) సమగ్రంగా 'మేజర్ న్యూస్' బహిర్గతం చేసేందుకు సంసిద్ధంగా ఉంది అయితే ఈ స్కామ్ లోని నల్లధనం వీరులపై చర్యలకు జిల్లా అధికారులు ఉపక్రమిస్తారా? లేక 'మేజర్ న్యూస్' రాష్ట్ర, కేంద్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తే ఆ స్కీమ్( పట్టించిన వారికి ప్రభుత్వ ప్రతిఫలం) 'మేజర్ న్యూస్' కు అమలు అవుతుందా అన్నది అధికారులే తెలియజేయాల్సి ఉంది. మరో విశ్లేషణాత్మక సమగ్ర సమాచార కథనంతో ఆ వంత పాడిన ఆ మాజీ ప్రజా ప్రతినిధి ఎవరు? ఆ టౌన్ షిప్ నుండి ఆయనకు, ఆయన కుటుంబానికి లభించిన లబ్ది ఏమిటి? ఆ టౌన్ షిప్ నుండి ఎవరెవరికి ఏ మేరకు ముడుపులు అందాయి? ఆ టౌన్ షిప్ కి సంబంధించిన బెంగళూరుకు చెందిన ఓ ప్రముఖ మొబైల్ ఫోన్ సంస్థ, డెవలపర్ ఎవరు? అన్న ఎన్నో ఎన్నెన్నో ప్రశ్నలకు 'మేజర్ న్యూస్' త్వరలో సమగ్రంగా పాఠకుల ముందుకు తీసుకువస్తుందని సవినయంగా తెలియజేస్తున్నాం.

# హత్యాయత్నం కేసులో వ్యక్తి అరెస్టు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలో శనివారం అబ్దుల్ అనే యువకుడిని షేక్ సికిందర్ అలియాస్ చాంద్ భాష అనే వ్యక్తి కత్తితో పొడిచిన సంఘటన చోటు చేసుకుంది. పూర్తి వివరాలు ఇలా. పట్టణంలోని ఆర్టీసీ బస్సు స్టాండ్ దగ్గర గల శస్త్ర కాలేజీ ముందర గల సిమెంట్ రోడ్ మీద శనివారం మధ్యాహ్నం సుమారు 01.30 సమయములో దోనిముక్కల కు చెందిన దూదేకుల అబ్దుల్ తన ఆటో తీసుకొని శస్త్ర కాలేజీ దగ్గర నిలబెట్టి ఆటో దిగి క్రిందకు రాగా, అక్కడే వానిని చంపాలన్న ఉద్దేశ్యంతో అదే దోనిముక్కలకు చెందిన షేక్ సికిందర్ బాష అలియాస్ చాంద్ బాష అబ్దుల్ కోసం ఎదురు చూస్తు ఉండి అక్కడికి అబ్దుల్ రావడంతో వెంటనే తనతో తెచ్చుకున్న కత్తి తీసుకొని అతని చాతి మీద, పొట్ట మీద మరియు శరీరం మీద పొడిచి అక్కడి నుండి వెళ్ళిపోయాడు. గాయపడిన అబ్దుల్ ను అక్కడ ఉన్న ఆటో డ్రైవర్స్ గుంతకల్లు గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకొని వెళ్ళినారు. సదరు గాయపడిన వ్యక్తి యొక్క తండ్రి వన్నూరప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుంతకల్ 2 టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం అయినది. ఈ కేసులో గుంతకల్లు ఎస్ పి డి ఓ, శివ భాస్కర్ రెడ్డి అధ్వర్యంలో గుంతకల్లు 2వ పట్టణ ఇన్ స్పెక్టర్ పి గణేష్, ఏ,ఎస్ఐ 2003, శాంతారాముడు మరియు సిబ్బంది కలసి ఆదివారం వచ్చిన సమాచారం మేరకు ఉదయం 10.30 గంటలకు పై తెలిపిన ముద్దాయిని హనుమాన్ జంక్షన్ రైల్వే స్టేషన్ ముందర పట్టుకొని అరెస్ట్ చేయడం అయినది. ఇలాంటి సంఘటనలు జరిగితే ఎవరిని ఉపేక్షించం అని గుంతకల్లు ఎస్ డి పి ఓ, శివ భాస్కర్ రెడ్డి మరియు గుంతకల్ 2 టౌన్ సీఐ పి గణేష్ తెలపడం జరిగింది.

# కాంట్రాక్టర్‌తో కుమ్మక్కు

▸▸ మొదటి పేజీ తరువాయి

సంబంధించినవే కావడం గమనార్హం. 8 కంటే అధికంగా ఓపి కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా వికలాంగుల కోసం ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేయాల్సి ఉండగా వాటి నియమాలను ఎలాంటి విధానాలలోనూ పాటించకుండా ఏర్పాటు చేశారు. కేవలం కాంట్రాక్టర్ తో కుమ్మక్కు కారణంగా ఎలాంటి ప్రమాణాలను కూడా పాటించకుండా ఈ మొత్తం వ్యవహారం కొనసాగిందని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారుల పూర్తి సహకారంతోనే ఈ వ్యవహారం గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆ ముగ్గురు ఉన్నతాధికారులు ఈ మొత్తం వ్యవహారానికి ప్రధాన కారకులని వారి కనుసన్నలలోనే ఈ వ్యవహారం కొనసాగుతుందని ఆరోపిస్తున్నారు. ఏకంగా జిల్లా ఉన్నతాధికారులను సైతం తప్పుదోవ పట్టించే విధంగా వారి వ్యవహారం ఉండడంతో నిత్యం కథనాలు వస్తున్న అనేక అవినీతి ఆరోపణలు వస్తున్నప్పటికీ నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారు. ఆ కాంట్రాక్టర్ తో నిత్యం కుమ్మక్కు కారణంగా వారి వ్యవహారం ఆరు పువ్వులు మూడు కాయలుగా కొనసాగుతోందని ఆరోపిస్తున్నారు. మూడుముక్కలాట వ్యవహారంలో పాపం అమాయకపు రోగులు తీవ్ర అవస్థలు పడుతున్న వారు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఆసుపత్రి వ్యవహారం రోజురోజుకు దిగజారుతున్నట్లు కనిపిస్తున్న పైకి మాత్రం ఆసుపత్రిలో ఎలాంటి అవినీతి జరగలేదని మొత్తం వ్యవహారాన్ని తాను చక్కబెడతానని ప్రతి బిల్లుకు ఐదు శాతం వాటా తీసుకునే వీకెండ్ లో కనిపించకుండా పోయే అధికారి ఈ విధంగా వారికి భరోసా కల్పించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు మరో అధికారి నిత్యం జీవోలు ప్రతి అంశానికి సంబంధించి జీవోలను చెబుతూ అక్కడి సిబ్బందిని ఇబ్బందులకు గురి చేసే ఓ మహానుభావుడు తనకు నెల నెల వచ్చే వాటాలో ఎక్కడ ఇబ్బంది ఎదురవుతుందోనని కొందరు తన అనుచర గణంతో ఎలాంటి అవినీతి జరగడం లేదంటూ కేవలం ఇతరులపై తన కోపాన్ని చూపుతూ వ్యవహారాన్ని చక్కబెడుతున్నాడు. వీరందరికీ వత్తాసు పలుకుతున్న మరో ఉన్నతాధికారి కేవలం ఇదంతా ఓ మాయ అని ఆసుపత్రి ప్రాంగణంలో రోగుల ఇబ్బందులు పార్కింగ్ లేక అవస్థలు పడుతున్న వారు నిత్యం జరుగుతున్న దొంగతనాలను సైతం పట్టించుకోకుండా ఆయన చూస్తూ కళ్ళులేని కబోదిల వ్యవహరిస్తున్నాడు. నెలనెలా తమకు వచ్చే మామూళ్లతో వారు ఈ వ్యవహారాన్ని చక్కబెడుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులను సైతం తప్పుదోవ పట్టించేందుకు వారు వెనుకాడడం లేదు.

ఎలాంటి అర్హతలు లేని వారిని ఉద్యోగులుగా నియమించుకొని ఉద్యోగాలకు సైతం కొంతమేర డబ్బులను వసూలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. సాధారణంగా ఈ వ్యవహారంలో పూర్తిస్థాయిలో నియామక వ్యవహారం కొనసాగాల్సి ఉండగా కేవలం డబ్బులు ఇచ్చిన వారికే నియామకాలు చేసినట్లు ఆరోపిస్తున్నారు. వారికి ప్రతినెల 18 వేలకు పైబడి జీతాన్ని చెల్లించాల్సి ఉండగా, కేవలం 10000 చెల్లించి అది కూడా ఆరు నెలలకు ఒకసారి అందిస్తున్నారని దీంతో వారు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎవరన్నా ప్రశ్నిస్తే వారిని ఉద్యోగం నుంచి తొలగించి అక్కడ చాలీచాలని జీతాలతో జీవితాలను గడిపేస్తున్నట్లు వారు వాపోతున్నారు. ఇంత వ్యవహారం కొనసాగుతున్న ఉన్నతాధికారులు ఆ కాంట్రాక్టర్కు పూర్తిగా దాసోహంగా మారారని ఆయన కనుసన్నలలోనే ఈ వ్యవహారాన్ని నడుపుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉద్యోగుల నియామకం నుంచి వారికి జీతాలు చెల్లించే విషయం రోగుల అవస్థలపై కూడా పూర్తి ప్రభావం చూపుతున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అంశానికి సంబంధించి మరిన్ని కథనాలు మీ ముందుకు...



# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత.. గాయకుడు లెనిన్ పిలుపు

## లక్షవిత్తన బంతుల తయారీకి శ్రీకారం చుట్టిన విలువలబడి విద్యార్థులు

కుందుర్పి, మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనందరిదీ అందుకు అందరూ సిద్ధంగా ఉందామంటూ ఎస్మే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ గాయకుడు లెనిన్ బాబు విలువలబడి విద్యార్థులకు పిలుపునిచ్చారు. కుందుర్పి మండలంలో పర్యావరణంతో మొదలుకొని యువతి యువకులకు ఉపాధి కల్పించే సేవా కార్యక్రమాలతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశాస్త్ర సాంకేతిక మండలి (ఏపిసిఓఎస్ఎస్టి) సహకారంతో కుందుర్పి మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న విలువలబడి వేసవి శిబిరాలలోని విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ కోసం లక్షవిత్తన బంతులు తయారుచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆదివారం మండల కేంద్రంలోని విలువల బడి -1సందర్భించిన ఎస్మేచారిటబుల్ వ్యవస్థ పకులు ఎస్మే లెనిన్ బాబు మాట్లాడుతూ కుందుర్పి మండలాన్ని హరిత మండలంగా మార్చడానికి విలువలబడుల విద్యార్థులు తయారుచేసిన లక్షవిత్తన బంతులను ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5వ తేదీన కుందుర్పి మండల వ్యాప్తంగా వెదజల్లుతామని, సామాజిక బాధ్యతతో పర్యావరణ పరిరక్షణకై అందరికీ స్ఫూర్తినిచ్చేలా విలువలబడి విద్యార్థులు లక్షవిత్తనాలను సేకరించి విత్తన బంతులు తయారు చేస్తుండటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల విలువలబడి ఉపాధ్యాయులు దిలీప్, సౌమ్య, నాగరాజు, చంద్ర, అనిత, శ్రీలత, కావ్య, లీలావతి హనుమంత రాయుడు, మంజుల, మల్లికార్జున, గిరిప్రసాద్, కో ఆర్డినేటర్లు శ్రీకాంత్, రఘువీరా, విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవ వేడుకలు..

ధర్మవరం. మేజర్ న్యూస్ : పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం రాత్రి స్వామివారి కళ్యాణోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి.ఆలయ ఈవో వెంకటేశులు, రథోత్సవ కమిటీ అధ్యక్షులు దాసెట్టి సుబ్రహ్మణ్యం,దేవాలయ ధర్మకర్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు.శ్రీదేవి, భూదేవి, శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవ వేడుకలను వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, చక్రధర్ లు నిర్వహించారు. ఉభయ దాతలుగా గజనాణ్యం పట్టు సాలే సంఘం వారు వ్యవహరించారు.వారికి ఆలయ ఈవో, రథోత్సవ కమిటీ వారు కృతజ్ఞతలు తెలిపారు. తిరుమల తిరుపతిలో జరిగే సాంప్రదాయ పద్ధతిలోనే ఈ కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రథోత్సవ కమిటీ అధ్యక్షులు దాసెట్టి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి యేటా మే నెలలో దాతలు, భక్తాదుల సహాయ సహకారాలతో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతోందన్నారు.ఈ కళ్యాణోత్సవం దాదాపు రెండు గంటల పాటు జరిగింది. కార్యక్రమంలో వందలాది మంది భక్తాదులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య.



ధర్మవరం. మేజర్ న్యూస్ : అప్పుల బాధతో ఓ యువ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం మండల పరిధిలోని ఏలుకుంట్ల గ్రామంలో జరిగింది. ఏలుకుంట్ల గ్రామానికి చెందిన యువరైతు గుట్టూరు బాలకృష్ణ (35) తనకున్న 5 ఎకరాల్లో మామిడి తోటను సాగు చేస్తున్నాడు, అదేవిధంగా అక్కడే వేరుశనగ పంటను సాగు చేసాడు.అయితే గత కొన్ని సంవత్సరాలుగా వర్షాలు లేక ఉన్న రెండు బోర్లలో కూడా నీరు ఇంకిపోవడంతో, పంట దిగుబడులు లేకుండా పోయాయి. అప్పులపాలై మనోవేదనకు గురయ్యాడు. తొలుత రెండు బోర్లు, తదుపరి రెండు బోర్లు వేసినప్పటికీ నీరు పడలేదు.అరకొరగా నీరు రావడంతో మామిడి తోట, వేరుశనగ పంటలు పూర్తిగా ఎండిపోయాయి.పంట పెట్టుబడులకు, బోర్లకు రు.5 లక్షల వరకు అప్పులు చేశాడు. అంతేకాక తన భార్య పేరుతో డ్వాక్రా సంఘంలో రు.50వేలు తీసుకొని, బ్యాంకులో తన బంగారాన్ని తాకట్టు పెట్టి మరో 40 వేల రూపాయలు అప్పులు చేసాడు.ఎంత ఖర్చు చేసినా పంటలు పండక పోవడంతో మనస్థాపానికి గురై ఇంటి సమీపంలోని షెడ్డులో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.ఆదివారం ఉదయం భార్య నిద్రలేచి చూసేసరికి భర్త కనిపించకపోవడంతో పొలానికి వెళ్లి ఉంటాడని ఆమె భావించింది.అయితే చుట్టుప్రక్కల వారు సమాచారం అందించడంతో ఇంటి పక్కన గల షెడ్డులో చూడగా తన భర్త ఉరి త్రాడుకు వేలాడుతూ శవమై కనిపించాడు. విషయం తెలియగానే రూరల్ పోలీసులు గ్రామానికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడి భార్య శ్రావణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



### ఎవరేమి అనుకున్నా

# మాకేటి సిగ్గు..

### వెంటిలేటర్ ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అధికారులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఎవరేమీ అనుకున్నా తమకేంటి సిగ్గు అన్నట్లు నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న ఉన్నతాధికారుల వ్యవహారం మారింది. ఇటీవల ఏర్పాటు చేసిన ఓపి కేంద్రంలో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వరుస కథనాలను సూర్య దినపత్రిక ప్రచురించిన నేపథ్యంలో అధికారులు గుట్టు చప్పుడు కాకుండా ఎలాంటి సిగ్గు లేకుండా వెంటిలేటర్లను కంటి తుడుపు చర్యగా ఏర్పాటు చేశారు. రేకుల మాటున అక్కడ పనిచేస్తున్న సిబ్బంది తీవ్ర అవస్థలు పడుతున్నారని వరుస కథనాలతో అధికారులను నిలదీసిన నేపథ్యంలో వారు ఇలాంటి చర్యను తీసుకున్నారు. అక్కడ ఏర్పాటు చేయాల్సిన ఇతర నియమ నిబంధనలను పూర్తిగా పక్కన పెట్టి కేవలం రేకులను కట్ చేసి వారికి పూర్తిస్థాయిలో వసతులు కల్పించామని మొత్తం ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా అధికారుల వ్యవహారం మారింది. ఇలాంటి నిస్సిగ్గు వ్యవహారానికి సిగ్గు సిగ్గు అంటూ ప్రజలు వాపోతున్నారు.

# రోడ్డునే మింగేస్తున్నారు!

▸▸ మొదటి పేజీ తరువాయి





### మచ్చుకు ఒకటి తీసుకుంటే..

అనంత నగరంలోని నామా టవర్ పక్కన ఉన్న వీధి నుంచి లిటిల్ ఫ్లవర్ పాఠశాల వరకు వెళ్లే దారిలో ఉన్న వీధి రోడ్డు నలభై అడుగుల రోడ్డుగా మున్సిపల్ రికార్డులలో నమోదు అయి ఉంది. కానీ అక్కడ ప్రస్తుతం కేవలం 8 అడుగుల రోడ్డు మాత్రమే ఉంది. 40 అడుగుల రోడ్డును కాస్త రోడ్డుకి ఇరువైపులా ఉన్నవారు దానిని ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టారు. ఏకంగా కాలువలపై కూడా నిర్మాణాలు చేపట్టడంతో ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయింది. నిత్యం రద్దీగా ఉండే ఆ వీధిలో 40 అడుగుల రోడ్డు ఉన్న ప్రాంతంలో కేవలం ఎనిమిది అడుగుల రోడ్డుకే పరిమితం చేయడంపై కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశానికి సంబంధించి పలుసార్లు నగరపాలక సంస్థ అధికారులకు, నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న టౌన్ ప్లానింగ్ అధికారులకు, మున్సిపల్ ఆర్డికి పలువురు స్థానికులు ఫిర్యాదు చేసినా అనేక దఫాలు నివేదికలు అందించినా కనీస చర్యలు చేపట్టకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో ఆక్కడి భవన యాజమానులు తమపై ఎవరూ చర్యలు తీసుకోరు అన్న ధీమాతో యదేచ్ఛగా ఒకరిని చూసి మరొకరు రోడ్డును ఆక్రమించుకుంటూ నిర్మాణాలను చేపడుతున్నారు.

ఈ అంశానికి సంబంధించి పలుమార్లు స్థానికులు సైతం కోర్టును ఆశ్రయించి అధికారులకు నోటీసులు అందజేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రోడ్డు ఆక్రమణ నిత్య ప్రక్రియగా అనంతపురం నగరంలో సాగుతోంది. దీని పర్యవసానంగా నగరంలో పలు ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య, డ్రైనేజీ సమస్య అధికమవుతోందని నగరంలోని నగరవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, టౌన్ ప్లానింగ్ ఆర్ డి స్థానికుల విన్నపాల మేరకు ఆ దిశగా చర్యలకు అడుగులు వేయాలని పలువురు కోరుకుంటున్నారు.





# తాడిపత్రిలో సిట్ అధికారుల తనిఖీలు

### సిట్ దర్యాప్తుతో పోలీసులలో అలజడి

### పట్టణంలో కొనసాగుతున్న 144 సెక్షన్

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలో సిట్ అధికారులు ఆదివారం తనిఖీలు చేపట్టారు. ఇటీవల తాడిపత్రి ప్రాంతంలో చోటు చేసుకున్న ఘర్షణల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఐజీ వినీత్ బ్రిజ్‌లాల్ నేతృత్వంలో 13 మంది సభ్యులతో ప్రత్యేక సిట్ బృందాన్ని డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా నియమించారు. అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో సిట్ బృందం ముమ్మరంగా దర్యాప్తు చేపట్టారు. తాడిపత్రి పట్టణానికి సిట్ బృందం శనివారం రాత్రి చేరుకుంది. ఈ సందర్భంగా గొడవలు జరిగిన ప్రాంతాలను సిట్ అధికారులు డీఎస్పీ వల్లూరు శ్రీనివాసరావుతో పాటు ఏసీబీ డీఎస్పీ నాగ భూషణం, ఏసీబీ ఇన్‌స్పెక్టర్ జీఎల్ శ్రీనివాస్ పరిశీలించి, వాటికి కారణాలు, ఎవరెవరి ప్రమేయం వుందనే అంశాలపై క్షుణ్ణంగా దర్యాప్తు చేశారు. జరిగిన అల్లర్లపై సిట్ బృందం దర్యాప్తు ముమ్మరం చేసింది. పోలింగ్ రోజు, ఆ మరుసటి రోజు జరిగిన హింసాత్మక ఘటనలపై ప్రత్యేక దృష్టి తో అర్ధరాత్రి వరకు విచారణ చేపట్టారు. అలాగే పోలింగ్ రోజున ఓం శాంతి నగర్?లో జరిగిన రాళ్లదాడి ప్రదేశాన్ని, పోలింగ్ మరుసటి రోజు 14వ తేదీన టిడిపి నాయకుడు సూర్యముని ఇంటిపై రాళ్లదాడి జరిగిన ప్రాంతాన్ని కూడా పరిశీలించింది. అలాగే స్థానిక ప్రజల అభిప్రాయాలు సేకరించారు. అలాగే జెసి ప్రభాకర్ రెడ్డి ఇంటికి ఎదురుగా ఉన్న జూనియర్ కాలేజీ రాళ్ల దాడికి వేదికైనా మైదానం ను పూర్తిగా పరిశీలించారు. ఆదివారం జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటిని, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటిని కూడా దర్యాప్తులో భాగంగా సిట్ బృందం తనిఖీ చేపట్టారు. రాళ్లదాడి అనంతరం.. జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటిపై, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇళ్లల్లో పోలీసులు జరిపిన దాడులను విచారించనున్నట్లు తెలుస్తోంది. వీటన్నింటిపై రిపోర్టు తయారు చేసి కేంద్ర ఎన్నికల కమిషన్ కు పంపించనుంది. ఇప్పటికే పట్టణవ్యాప్తంగా జరిగిన అల్లర్లు, రాళ్లదాడి, హింసాత్మక ఘటనలకు సంబంధించి పలువురిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇప్పటి వరకు కేసు నమోదు చేసిన వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకున్నారో అడిగి తెలుసుకుని వాటిని సిట్ నివేదికలో అధికారులు పొందుపరచనున్నారు. శనివారం రాత్రి మొదలైన సిట్ దర్యాప్తు ఆదివారంతో ముగిసింది. సిట్ అధికారుల పర్యటనతో జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. మరోసారి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసింది. ఇదిలా వుండగా ఆదివారమే ఎన్నికల సంఘానికి సిట్ నివేదిక సమర్పించనున్నట్టు సమాచారం.

### అధికారులలో అలజడి

సిట్ అధికారులు తాడిపత్రి పట్టణం ప్రవేశంతో పోలీస్ అధికారులో అలజడి మొదలైంది. రాళ్ల దాడి హింసాత్మక ఘటన లో సమస్యను అదుపు చేయడంలో పోలీసు ఉన్నతాధికారులు విఫలమయ్యారని ఈసీ కన్నెర్ర చేసింది. దీంతో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, తాడిపత్రి డిఎస్పి సీఎం గంగయ్య, పట్టణ సీఐ మురళీకృష్ణ సస్పెండ్ అయ్యారు. రాళ్ల దాడికి సంబంధించి పూర్తి నివేదికను సేకరించడానికి ఎలక్షన్ ఈసీ సిట్ బృందాన్ని పలు ప్రాంతాలకు పంపడం జరిగింది. తాడిపత్రి పట్టణం నందు సిట్ అధికారులు పోలీసులతో కలిసి రాళ్లదాడికి సంబంధించి క్షేత్రస్థాయిలో వెళ్లి నివేదికలు తయారు చేశారు. అలాగే తయారుచేసిన పూర్తి నివేదికను సిట్ అధికారులు ఈసీకి అందజేయడంతో ఎలాంటి చర్యలు తీసుకుంటుందో అన్న ఉత్కంఠలో పోలీసులు ఉన్నారు.

### పట్టణంలో కొనసాగుతున్న 144 సెక్షన్

పట్టణంలో 144 సెక్షన్ అమల్లో ఉందని ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమ్మికూడి ఉండడం చట్ట విరుద్ధమని ఈ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని పోలీసు అధికారులు తెలిపారు. అలాగే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ప్రతిరోజు పోలీసు ఉన్నత అధికారులు ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహిస్తున్నారు. అలాగే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చెన్నై నుంచి రాపిడ్ యాక్షన్ ఫోర్స్, మరో 10 సంస్థలకు చెందిన పోలీసులు తాడపత్రి పట్టణానికి చేరుకున్నారు. పట్టణం నలు దిక్కుల పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ...

▸▸ మొదటి పేజీ తరువాయి

తీసుకుంటామన్నారు. క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందితో మాట్లాడి మెరుగైన పోలీసింగ్ కు కృషి చేస్తామన్నారు. సెన్సిటివ్ గ్రామాలు, బౌండోవర్లు... ఇలా ఏదైనా చట్టపరంగా ముందుకెళ్తామన్నారు. ఎన్నికల నియమ నిబంధనల మేరకు స్ట్రాంగు రూంల వద్ద పటిష్ట



మూడంచెల భద్రత కొనసాగుతోందని... కౌంటింగ్ ప్రక్రియ సందర్భంగా కూడా ఎలాంటి హింస, అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

### మూడంచెల భద్రతను మరింత బలోపేతం చేయండి

స్థానిక జెఎన్టీయు స్ట్రాంగు రూంల భద్రతను ఎస్పీ గౌతమిశాలి పరిశీలించారు. కేరళ సాయుధ స్పెషల్ పోలీసులు, ఏ.ఆర్ సాయుధ పోలీసులు మరియు సివిల్ పోలీసులు మూడంచెల భద్రత నిర్వహిస్తుండటాన్ని సమీక్షించి మరింత బలోపేతం చేయాలన్నారు. పార్కింగ్ స్థలాన్ని స్ట్రాంగు రూంలకు దూరంగా ఏర్పాటు చేయాలని, అన్ని గేట్లలోను సిబ్బందిని బందోబస్తుకు నియమించాలని సూచించారు. కౌంటింగు రోజున తీసుకోవాల్సిన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అవాంఛనీయ ఘటనలకు, హింసకు తావులేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ గారితో పాటు అదనపు ఎస్పీలు ఆర్ విజయభాస్కర్ రెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి (ఏ.ఆర్ ), అనంతపురం డీఎస్పీ టి.వి.వి ప్రతాప్, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజ, సి.ఐ లు జాకీర్ హుస్సేన్, ఇందిర, రెడ్డెప్ప, ప్రతాప్ రెడ్డి, తదితరులు వెళ్లారు.



# అనంతపూర్ ప్రీమియర్ లీగ్...

### ఫైనల్ కు చేరిన అనంత రైజింగ్ స్టార్స్ జట్టు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీలో ఆదివారం అనంత క్రీడా గ్రామంలో ఇండియన్ సిక్సర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్లో అనంత రైసింగ్ స్టార్స్ జట్టు విజయం సాధించడంతో 21వ తేదీన జరగనున్న ఫైనల్ కు అనంత రైసింగ్ స్టార్స్ జట్టు చేరింది. మధ్యాహ్నం జరిగిన మరో మ్యాచ్లో ఫ్యామిలీ క్లబ్ వర్సెస్ యునైటెడ్ చాంపియన్స్ పోటీ పడగా ఫ్యామిలీ క్లబ్ జట్టు విజయం సాధించింది. సోమవారం ఫ్యామిలీ క్లబ్ వర్సెస్ ఇండియన్ సిక్సర్స్ జట్ల మధ్య క్వాలిఫైయర్ 2 మ్యాచ్ జరుగుతుందని ఏ డి సి ఏ కార్యదర్శి మధు ఆచారి తెలిపారు. మంగళవారం ఫైనల్ మ్యాచ్ ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు.





## ఐదవ రోజు కొనసాగిన వేసవి శిక్షణ తరగతులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి శిక్షణా తరగతులు సంస్థ కార్యదర్శి రమ ఆధ్వర్యలో ఆదివారం ఐదవ రోజు కొనసాగాయి. ఈ శిక్షణ తరగతులలో విద్యార్థులకు యోగ ఎలా చేయాలి, యోగా ద్వారా ఎలాంటి ప్రయోజనాలు అనే అంశాలపై ట్రైనర్ వెంకటేష్ అవగాహన కల్పించారు. చిత్రలేఖనంపై హర్ష అనిల్ , స్టోరీ టెల్లింగ్‌పై మహేష్, మధులు విద్యార్థులకు మెలుకువలు నేర్పించారు. రిటైర్డ్ హెచ్ఎం సూర్యనారాయణ హిందీ పద్యాలు చదివి వాటి అర్థాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కావేరి, ఉజ్జినేస్వరి, ముత్యాలమ్మ గంగాధర్ పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం కార్యవర్గ విస్తరణ...

అనంతపురం విద్య మేజర్ న్యూస్





ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం కోర్ కమిటీ సమావేశంలో అనంతపురం జిల్లా నూతన కార్యవర్గాన్ని విస్తరించింది. గుత్తి మండలం ఊపిచర్ల ప్రాథమికోన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శివప్రసాద్ నాయుడును జిల్లా ఉపాధ్యక్షులుగా.. గార్లదిన్నె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సంజీవపురం బీసీ కాలనీలో పనిచేస్తున్న ఆదిశేషయ్యను కార్యదర్శిగా ఎన్నుకున్నారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా రాష్ట్ర కమిటీలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారులు టీ వెంకటేశ్వర ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాజేంద్రప్రసాద్, అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, జిల్లా కోశాధికారి రాఘవేంద్ర గుప్తా, ఉపాధ్యక్షులు హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. .

## నీటిలో మునిగి బాలుడు మృతి..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని చెరువులో ఈతకు వెళ్లి బాలుడు ఇమ్రాన్ (12) మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. నగర శివారులోని ఇందిరానగర్ కు చెందిన బాలుడు తన స్నేహితులతో కలిసి నగర శివారులోని చెరువులో ఈతకు వెళ్లాడు. లోతు అధికంగా ఉన్న ప్రాంతానికి వెళ్లడంతో నీటిలో మునిగి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

తనకల్లు మేజర్ న్యూస్ : రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర సమరయోధుడు, కమ్యూనిస్టు గాంధీగా పేరురొందిన పుచ్చలపల్లి సుందర య్య వర్ధంతిని ఆదివారం సిపిఎం ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ గాంధీ నాయకత్వం పట్ల ఆకర్షితులైనా సుంద రయ్య 1930లో తన 17వ వేట చిన్న వయ సులోనే స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. పుచ్చలపల్లి సుంద రయ్య అగ్రకులంలో పుట్టి పేదలకు అను గారిని కులాలకు తన వందల ఎకరాలు పొలమును పంచిన ఏకైక వ్యక్తి సుంద రయ్య అన్నారు. పార్ల మెంటు రాజ్యసభ సభ్యుడిగాను రాష్ట్ర శాసనసభ సభ్యులు తన సేవలను ప్రజలకు అందించారు. ఆయన మరణాంతరం తన భార్య ఆంధ్రప్రదేశ్ పార్టీ సాధారణ కార్యదర్శిగా కేంద్ర కమిటీ సభ్య రాలుగా అతని భార్య లీలా సుందరయ్య కూడా సిపిఐ సిపిఎం పార్టీలలో ఒక ముఖ్య నాయకురాలుగా సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శివన్న, సిఐటియు నాయకులు వేమన్న, వ్యవసాయ కార్మిక సంఘం శ్రీనివాసులు, నాగేంద్ర, వెంకటేష్, నరసింహులు, రామాంజనేయులు, పాల్గొన్నారు.



# ప్రజల దాహార్తిని తీర్చుతున్న 'ప్రాణదాత' రెడ్డెప్పశెట్టి

- ఉచితంగా మినరల్ వాటర్ నీరు అందిస్తున్న వైనం..
- కాంభోజి రెడ్డెప్పశెట్టిపై కదిరి ప్రజలు ప్రశంసలు జల్లు..

**కదిరి, మేజర్‌న్యూస్ :**
భూగర్భ జలాలు అడుగంటిపోవడం.. తాగు నీటి కోసం కిలో మీటర్ల దూరం వెళ్లి ప్రజలు తెచ్చుకొంటున్నారు.. వేసవి కాలం వస్తే ఈ తాగునీటి కష్టాలు మరింత రెట్టింపుగా ఉంటాయి. కదిరి పట్టణంలోని రాయచోటి రోడ్డులో శ్రీసాయి మినరల్ వాటర్‌ను పేదలు, పట్టణ వాసులకు గత కొన్ని నెలలుగా ఉచితంగా అందిస్తున్నారు ఆ ధాత. వివరాల్లోకి వెళితే..కదిరి పట్టణానికి చెందిన మాజీ ఖాద్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయ కమిటి చైర్మన్ కాంభోజి రెడ్డెప్పశెట్టి, వారి కుమారుడు వెంకటేష్‌లు ప్రజలకు సేవ చేయాలన్న ఏకైక లక్ష్యం వారిధి. గత కొన్ని సంవత్సరాలుగా రెడ్డెప్పశెట్టి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. రెడ్డెప్పశెట్టి కుమారుడు వెంకటేష్‌కు ప్రజలకు సేవ చేయాలన్న తపన.. ఆలోచన ఎక్కువ. తాగునీటి కోసం పట్టణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి..దాహార్తిని తీర్చాలని నిర్ణయించుకొని రాయచోటి రోడ్డులో శ్రీసాయి మినరల్ వాటర్ పేరుతో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ఉచితంగా నీటిని అందిస్తున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి మిషనరీని కొనుగోలు చేసి, పట్టణ ప్రజలకు చల్లని నీటిని అందించడం జరుగుతోంది. ఈ వాటర్ ప్లాంట్ ద్వారా ఉచితంగా వేల సంఖ్యలో నీటిని పట్టుకొని వెళ్తున్నారు.




ప్రధానంగా నిజాంవలీ కాలనీ వాసులు, మశానంపేట, రాయచోటి రోడ్డు వాసులతో పాటు కుమ్మరవాండ్లపల్లి పాటు తూర్పు వైపున చాలా గ్రామాల వాసులు క్యాన్ల ద్వారా తాగునీటిని తీసుకెళ్తున్నారు. అలాగే నిత్యం ఆటో, ఇతర వాహనదారులు తాగు నీరు సేవిస్తూ.. రెడ్డెప్ప శెట్టి సేవలపై ప్రశంసలు జల్లు కురిపిస్తున్నారు. కొందరు వ్యాపారుల వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి, వేల సంపాదిస్తుంటే.. రెడ్డెప్పశెట్టి, ఆయన కుమారుడు వెంకటేష్ ఉచిత మినరల్ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేసి తాగునీటి అందిస్తూ ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచి పోయేలా సేవలందిస్తున్నారు. ప్రస్తుతం వేసవికాలం కావడంతో చల్లని నీటి కోసం క్యూ కడుతున్నారు. తాగునీరు సేవించిన వారంతా రెడ్డెప్ప శెట్టిని తలచుకొంటూ ప్రశంసిస్తున్నారు. కొందరికి సంపదలు ఎక్కువ ఉన్నా కూడా సేవ చేసే గుణం ఉండదని.. కానీ ఉన్న దానిలో కూడా ప్రజల సేవ కోసం ఉపయోగిస్తున్న రెడ్డెప్ప శెట్టి లాంటి వారు చాలా అరుదు. రెడ్డెప్ప శెట్టి చేస్తున్న సేవా కార్యక్రమాలపై కదిరి ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## ముగిసిన రాష్ట్ర స్థాయి యోగాసన జడ్జ్స్ శిక్షణ శిబిరం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని స్థానిక వేమన టెలిఫోన్ భవన్ లో రాష్ట్ర స్థాయి శిక్షణా స్థాయి ముగింపు కార్యక్రమం ఆదివారం ముగిసింది. ఈ శిబిరంలో జిల్లా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే. శివశంకర్ మాట్లాడుతూ యోగాసనా న్యాయమూర్తి శిక్షణ పొందిన వారికి దిశ నిర్దేశం చేశారు. పిల్లల్లో యోగ పట్ల అశక్తి కలిగించటం లో భాగం గా యోగాసన ను ఒక క్రీడ గా గుర్తించడం ఆనందించదగ్గ విషయం అని తెలిపారు. ఈనెల 17వ తేదీ నుండి 19వ తేదీ వరకు రాష్ట్రస్థాయి జడ్జెస్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ అనంతపురం యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ఎం రాజశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించారు. రిటైర్డ్ జడ్జ్ కే శివశంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బి బాలగంగాధర్ రెడ్డి, డిప్యూటీ జనరల్ మేనేజర్ బిఎస్ఎన్ఎల్, పి. గురు ప్రసాద్ అడ్వకేట్, అనం తపూర్ క్లబ్ కార్యదర్శి పి.కేశవ రెడ్డి, యోగ గురువు ను దివాకరు మారుతి ప్రసాదు, తారక రామయ్య, దాదులురయ్య, తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యోగాసనా స్పోర్ట్స్



అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు రాధిక, ఉపాధ్యక్షులు జే. శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి కరిబండి రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ లు రమణ, రీసోర్సెస్ పర్సన్ లు శ్రీధర్ రెడ్డి, నిర్మల రెడ్డి, అనిల్ , రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి వచ్చిన ట్రైనీ జడ్జ లు పాల్గొన్నారు.

## పురుగుల మందు కలిపిన నీరు తాగి
## గేదెలు మృతి..





శెట్టూరు మేజర్ న్యూస్ : మండలం లక్ష్మపల్లి పంచాయతీకి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు శెట్టూరు మండలం వైస్ ఎంపీపీ వడ్డే ముత్యాలుకి సంబంధించిన రూ.1,20,000 విలువ గల గేదెలను పురుగుల మందు కలిపి గేదెలు తాగు నీటి తొట్టిలో పురుగుల మందును కలిపి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారు . ఇలాంటి దురాఘాతలకు పాల్పడిన వారు ఎంతటి వారు అయినా సరే చట్టం ముందు నిలబెట్టి కఠినాతి కఠినంగా శిక్షించాలని బాధితులు కోరారు. ఏ రైతుకు ఇలాంటి అన్యాయం జరగకుండా రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడకుండా తగిన గుణపాఠం చెప్పాలని తెలియజేయడమైనదిన్నారు

## ఎన్నికల్లో విజయం మనదే..
### - మాజీమంత్రి సునీత

అనంతపురం, మేజర్ న్యూస్ : రాప్తాడు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల టీడీపీ నాయకులతో అనంతపురం క్యాంప్ కార్యాలయంలో సమావేశమై సార్వత్రిక ఎన్నికల సమయంలో ఆయా గ్రామాలలో జరిగిన పరిస్థితులను పరిటాల సునీత సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామల్లో ఓటింగ్ శాతం మనకు అనుకూలంగా ఉన్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో మనదే విజయం అన్నారు. ఎన్నికల కౌంటింగ్ వరకు గ్రామాల్లో అల్లర్లు లేకుండా ప్రశాంతంగా ఉండాలని సూచించారు.



# ఘర్షణలో వాలంటీర్ మృతి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మాటా,మాటా పెరగటతో ఘర్షణ జరిగి వాలంటీర్ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొత్తబోయలపల్లి వద్ద చోటు చేసుకుంది. పెనుకొండ డిఎస్పీ బాగిజాన్ సైదా తెలిపిన వివరాల మేరకు మల్లాపల్లిలో వాలంటీర్‌గా పని చేస్తున్న అనిల్‌కుమార్ యాదవ్(27) తన మిత్రుడైన అదే గ్రామానికి చెందిన నరసింహమూర్తి, నరేశ్‌లతో కలిసి సరిహద్దు గ్రామమైన పెసలబర్తిలో మందు తాగడానికి వెళ్లడం జరిగిందన్నారు. అయితే తనకు ఫోన్ రావడంతో అర్జెంటుగా వెళ్లాలని ఒక్కడే ద్విచక్రవాహనంలో సొంత గ్రామానికి వెళ్లడానికి రాగా అదే సమయంలో మార్గమధ్యంలో కారులో వెళ్తున్న నలుగురు వ్యక్తులతో వాగ్వివాదం చోటు చేసుకొవడంతో వారు మృతినిపై దాడి చేసి కొట్టడం జరిగిందని, ఈ ఘటనలో అనిల్‌కుమార్ యాదవ్ అక్కడికక్కడే మృతి చెందాడని ఆయన తెలియజేశారు. అయితే విషయం తెలుసుకున్న వెంటనే సిఐ



సుబ్బరాయుడు ఘటన స్థలానికి చేరుకొని, నిందితుల వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని, అనంతరం కేసు నమోదు చేయించి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఆయన వెల్లడించారు. అయితే ఘర్షణకు గల కారణాలపైన విభిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి. నిందితుడు కూడా మందు తాగడానికి కొత్తచెరువు నుంచి పెసలబర్తికి వెళ్లడం జరిగిందని, ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలపై వారి మధ్య వాగ్వివాదం జరిగినట్లుగా సమాచారం. దీనిపైనే ఘర్షణ చోటు చేసుకొని మృతుడిపై దాడి చేసినట్లుగా ప్రచారం జరుగుతావుంది. అయితే ఏమైనప్పటికి నిజానిజాలు పోలీసుల విచారణలో తెలనున్నాయి.

# పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత తొలి పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా పెనుకొండ పట్టణంలో సిఐటియు కార్యాలయంలో కామ్రేడ్ సుందరయ్యకి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ కమ్యూనిస్టు గాంధీన సుందరయ్య తెలుగు నాట ఉద్యమ నిర్మతంలో ప్రముఖుడు కుల వ్యవస్థను నిరసించిన ఆయన అసలు పేరు పుచ్చలపల్లి సుందర రామిరెడ్డి తన పేరులోని రెడ్డి అనే కుల సూచికను తొలగించుకున్నారు. సహచరులు ఇతన ను పుచ్చలపల్లి సుందరయ్య అనే పిలిచేవారు ఆయన నిరాడంబరంతో ఆదర్శ జీవితం గడిపారు స్వతంత్ర పోరాటం లోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. సుందరయ్య భార్య కూడా సిపిఎం లో ముఖ్య నాయకురాలుగా తెలంగాణ ప్రజా పోరాటం దాని పాఠాలు విశాలాంధ్రలోని ప్రజారాజ్యం వంటి పుస్తకాలు నివేదికలో రాశారు. పార్లమెంటు అసెంబ్లీ సభ్యునిగా సుదీర్ఘకాలం పనిచేశారు. పార్లమెంట్లో కూడా సైకిల్ మీద వెళ్లేవారు తన స్వగ్రామంలో వ్యవసాయ కార్మికులను సంఘటితం చేసి కృషి





చేశారు. చేయడానికి కృషి చేశారని ఆయన ఆశయాలు స్ఫూర్తితో పోరాటాలు ఉద్యమాలు ఆయన బాటలో ఈ సభ్యుడు కూడా నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రమేష్, సిపిఎం పార్టీ కమిటీ సభ్యులు తిప్పన్న, బాబావాలి, గంగాధర్, మాభాష తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీని బలహీనపరచడం అర్ధరహితం

## -ఉరవకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దశాబ్దాల చరిత్ర కలిగిన భారతీయ కాంగ్రెస్ పార్టీని ఆ పార్టీలో కొందరు అర్ధరహితమైన, అనుచిత వ్యాఖ్యలు చేసి పార్టీని బలహీనపరచడం సరైన విధానం కాదని , ఇలాంటి వ్యక్తుల పట్ల పార్టీ అధిష్టానం అప్రమత్తంగా ఉండాలని, అలాంటి వారిపై పార్టీ పరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు వడ్ల ఆంజనేయులు, రాష్ట్ర ఓబిసి కార్యదర్శి రేగాటి చెన్నప్ప, జిల్లా కార్యదర్శి ఇంద్రావతి ఓబులేసు, వజ్రకరూరు పార్టీ మండల కన్వీనర్ పందికుంట శ్రీకాంత్ వర్మ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో పదవులను అనుభవిస్తున్న కొందరు నాయకులు పార్టీ పట్ల దిగజారుడు వ్యాఖ్యలు చేయడం అభ్యంతరకరమన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీలో ఉన్న కొందరిపై నిరాధార ఆరోపణలు



చేయడం దారుణమైన చర్యగా మొండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు కనీసం ఏజెంట్లను నియమించుకోలేదని విమర్శలు చేయడం తగదన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాల్సింది పోయి పార్టీని కించపరచడం సబబు కాదని మండిపడ్డారు. పార్టీని బలహీనపరిచే విధంగా ఆరోపణలు చేసిన వారిపై పార్టీ అధిష్టానం వెంటనే క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నట్లు తెలిపారు.

# పోరాట యోధుడు.. దివంగత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పేద ప్రజలు, వలస కూలీల పక్షాన పోరాడిన పోరాట యోధుడు దివంగత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో ఆయన వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ సుందరయ్య చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. మచ్చలేని మహనీయుడని, భారతదేశ తొలి ప్రతిపక్ష నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని కీర్తించారు. తనకున్న వందల ఎకరాల సాగు భూమిని నిరుపేదలకు పంచి, నిరుపేదగా జీవించి పేదల పక్షాన నిలిచిన త్యాగమూర్తి అని తెలిపారు. s తెలంగాణ విముక్తి కోసం సాగించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లో తన వంతు భూమిక పోషించిన ఉద్యమ కారుడని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మురళి, భాష, మోహన్, అంజి, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 23న రమణ మహర్షి ఆశ్రమంలో

# గురు పౌర్ణమి వేడుకలు



**ధర్మవరం మేజర్ న్యూస్..** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ సమీపంలో గల రమణ మహర్షి ఆశ్రమం నందు ఈనెల 23న గురు పౌర్ణమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకులు చిప్పల వెంకప్ప పేర్కొన్నారు. శ్రీఅరుణాచల శివనామ స్మరణ తో వైశాఖ పౌర్ణమి రోజున అనగా బహు ప్రాధాన్యత సంతరించుకున్న పౌర్ణమిగా భక్తులు భావిస్తారు. 23 న ఉదయం సమయం11గంటలకు ఆశ్రమం నందు అరుణాచల మహా దీపం స్వచ్ఛమైన గోమాత నెయ్యితో వెలిగించడం జరుగుతుందన్నారు. అనంతరం రమణ భక్తులచే అక్షరమాణిమాల పారాయణం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులెల్లరు ప్రశాంతంగా ధ్యాన సమూహం లో ఆసీనులు కావాలని చిప్పలవెంకప్ప పేర్కొన్నారు. అనంతరం రమణ భక్తులచే సత్సంగ కార్యక్రమం నిర్వహిస్తామని మధ్యాహ్నం ఒంటిగంటలకు నారాయణ సేవ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భగవాన్ శ్రీ రమణ మహర్షిల వారి మీద అనన్య భక్తి భావంతో స్వచ్ఛంతంగా ఈ కార్యక్రమానికి తరలివస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# స్పెషల్ సబ్ జైలు ఆకస్మిక తనిఖీ

## - డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ జి శ్రీనివాస్



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** హైకోర్టు వారి ఆదేశాల మేరకు అనంతపురం డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ మరియు ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ జి. శ్రీనివాస్ పెనుకొండ స్పెషల్ సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేయడమైనది. సబ్ జైలు యందు బ్యారెకులు, టాయిలెట్లు, వంటగది, స్టోర్ రూమ్, రికార్డులు మరియు ఖైదీలతో సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు అయిన ఎం. బుజ్జప్ప ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పెనుగొండ మరియు ముజీబ్ పసపల సయ్యద్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్, ఎస్ అజ్గర్ హుస్సేన్, సబ్ జైల్ సూపర్డెంట్ పెనుగొండ మరియు కోర్టు సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# టిప్పర్, ద్విచక్ర వాహనం ఢీ..యువకుడు మృతి



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నల్ల బోయినపల్లి క్రాస్ వద్ద ఆదివారం టిప్పర్, ద్విచక్ర వాహన ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు చెన్నై నుండి ద్విచక్ర వాహనంలో విష్ణువర్ధన్ బాబు, అశోక్ రెడ్డి వస్తుండగా నల్లబోయినపల్లి క్రాస్ వద్ద కు రాగానే టిప్పర్ లారీని ఢీ కొట్టిన ద్విచక్ర వాహన చోదకులు అశోక్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు విష్ణువర్ధన్ బాబు రక్త గాయాలు అయ్యాయి అతనిని స్థానికులు బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రికి తరలించారు. దీనిపై బత్తలపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అపరిశుభ్రతకు కేరాఫ్ రేగాటిపల్లి

## -సచివాలయం పక్కనే చెత్త చెదారం



**ధర్మవరం మేజర్ న్యూస్.** ధర్మవరం మండలం రేగటిపల్లి గ్రామం అపరిశుభ్రతకు కేరాఫ్ గా నిలు స్తోంది. ఎక్కడ పడితే అక్కడ చెత్త చెదారంతో అపరిశుభ్రత తాండవిస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. రేగాటి పల్లి ఎస్సీ కాలనీ సచివాలయం మరోపక్క తాగునీటి కులాయి తో పాటు వాటర్ ప్లాంట్ కూడా ఉంది . వాటి సమీపంలోనే చెత్తాచెదారంతో నిండిపోయి పందుల కుక్కలు సైతం చెత్తాచెదారంలోనే ఉంటూ మరింత అపరిశుభ్రతకు కారణమవుతున్నాయి. దీంతో అపరిశుభ్రత వల్ల రోగాలు ప్రభలే అవకాశం కూడా లేకపోలేదు. అపరిశుభ్రతను తొలగించడంలో సంబంధిత అధికారులు పట్టించు కోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని గ్రామాల్లో అశోక్ ఆ పరిశుభ్రతను తొలగించి స్వచ్ఛ గ్రామాలుగా తీసుకువచ్చి ప్రజలు అనారోగ్యాలు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## పెట్రోల్ బంకులకు నోటీసులు జారీ

**– పెట్రోల్‌ను బాటిళ్లలో వేస్తే కఠిన చర్యలు – ఎస్సై రమేష్ బాబు**

నల్లమాడ, మేజర్ న్యూస్ : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఇటీవల రాష్ట్రంలో చోటు చేసుకున్న అల్లర్లు, ఘర్షణలు దృష్ట్యా పెట్రోల్ బంకు లలో పెట్రోల్ ను బాటిళ్లలో అమ్మకాలు నిషేధించాలని మండలంలోని పెట్రోల్ బంక్ యజమానులు వెంకటనారాయణ రెడ్డి, పొరకల నాగ రాజు నోటీసులు జారీ చేసినట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు. వాహనాలలో మాత్రమే ఇంధనం నింపాలని, బాటిలలో డీజిల్, పెట్రోల్ విక్రయాలు జరి పితే వారి బంక్ ల లైసెన్సులు రద్దు చే యడంతో పాటు వారి పై చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు. శాంతిభద్రతల కోసం ప్రజలు సహకరించాలని కోరారు.

## పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని సిపిఎం కార్యాలయం వద్ద ఆదివారం సిపిఎం నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలను సిపిఎం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ భూస్వామ్య కుటుం బంలో జన్మించిన సుందరయ్య తన బాల్యం నుండే దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని జైలుకెళ్లాడ న్నారు. తన బాల్యం నుండే కుల వివక్షకు, అంటరానితనానికి వ్యతిరేకంగా తన సొంత ఇంటి నుంచే పోరాటాన్ని ప్రారంభిం చారన్నారు. దక్షిణ భార %శ్రీ%త దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం కృషి చేశాడని అన్నారు. 17 సంవత్సరాలు ప్రజాప్ర తినిధిగా పనిచేసిన సుందరయ్య నిరం తరం ప్రజల బాగోగుల కోసం చట్టసభలో సైతం పోరాడారని తెలి పారు. తను చనిపోయే వరకు సమ సమాజ స్థాపన కోసం, తను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి నిరంతరం ప్రజల కోసం పనిచేసిన మహనీయుడు అన్నా రు. సుందరయ్య ఆశ య సాధనకు పూను కోవాలని పార్టీ శ్రేణు లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు బడా సుబ్బిరెడ్డి, పట్టణ కార్యదర్శి జి.ఎల్ నరసింహులు, నాయకులు జగన్మో హన్, బాబ్జాన్, రామ్మో హన్, శాంతి బాయ్, ఫాజిల్, లక్ష్మీబాయి, ఆంజనేయులు, తిరుపాల్, తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మచ్చలేని మహనీ యుడు, భారతదేశ తొలి ప్రతిపక్ష నేతసుందర రాంరెడ్డి తన పేరును సుందరయ్య గా మార్చుకుని పేదలకు అయ్యగా అన్నం పెట్టే మార్గాన్ని ఎంచుకున్న మహానేత. తనకున్న వందల ఎక రాల సాగుభూమిని కడుపేదలకు పంచి, నిరుపేదగా జీవించిన పేదల ప్రేమ మూర్తి. సైకిల్ పై పార్లమెంట్ కు వెల్లి నిరాడంబరతను చాటిన నిజాయితీ పరుడు. తెలంగాణ దాస్యవిముక్తి గా వించి న తెలంగాణా సాయు ధ రైతాంగ పోరాట రథసారధి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి పురస్కరించుకొని మండల కేంద్రంలో సిపిఎం నాయకులు ఆయన చిత్రపటం ఏర్పాటుచేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ప్రతి కామ్రేడ్ ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. 17 సంవత్సరాలు ప్రజాప్ర తినిధిగా పనిచేసిన సుందరయ్య నిరం తరం ప్రజల బాగోగుల కోసం చట్టసభలో సైతం పోరాడారని తెలి పారు. తను చనిపోయే వరకు సమ సమాజ స్థాపన కోసం, తను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి నిరంతరం ప్రజల కోసం పనిచేసిన మహనీయుడు అన్నా రు. ఈ కార్యక్రమంలో. సిపిఎం నాయకులు. వివి రమణ, శ్రీరా ములు, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి విత్తన కాయలకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి : ఏవో

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు ప్రభుత్వం సబ్సిడీ ధరతో విత్తన వేరుశనగ కాయలను అందజేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఇలియాజ్ అహమ్మద్ తెలిపారు. మాట్లాడుతూ ఈ నెల 20 నుండి వేరుశనగ విత్తన పంపిణీ రిజిస్ట్రేషన్ కొరకు రైతులు వారి పరిధిలోని రైతు భరోసా కేంద్రం నందు సంప్ర దించాల న్నారు.

మొదటగా విత్తనం కొరకు రిజిస్ట్రే షన్ చేస్కున్న రైతులకి మాత్రమే విత్తనం అందజేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు తమ వెంట పట్టాదారు పాసుపుకం, ఆధార్ కార్డు,మొబైల్ ఫోన్ కచ్చితంగా తీసు కొని వెళ్ళాలన్నారు. 0.5 ఎకరాలు ఉన్న రైతుకు 30 కేజీల బ్యాగ్ ఒకటి , 0.5- 1.0 ఎకరాలు ఉన్నా రైతుకి 30 కేజీల బ్యాగులు రెండు, 1.01 ఎకరాల పైనున్న వారికి 30 కేజీల బ్యాగులు 3 పంపిణీ చేస్తామ న్నారు. కె-6 , టిసి జిఎస్ - 1694 రకం విత్తనానికి సంబంధిం చి 30 కేజీల 1 బ్యాగ్ పూర్తి ధర రూ. 2,850 ఉండగా, అందులో సబ్సిడీ 1,140 రూపా యలు పోగా రూ. 1,710 చెల్లించాలో. - కే.-6, టిసి జిఎస్ - 1694 రకం విత్తనానికి సంబంధించి 60 కేజీల 2 బ్యాగ్ ల పూర్తి ధర రూ. 5,700 ఉండగా, అందులో సబ్సిడీ 2,280 రూపాయలు పోగా రూ. 3,420 చెల్లించాలి. కె-6, టి సి జిఎస్ - 1694 రకం విత్తనానికి సంబంధిం చి 90 కేజీల 3 బ్యాగ్ ల పూర్తి ధర రూ. 8, 550 ఉండగా, అందులో సబ్సిడీ 3,420 రూపాయలు పోగా రూ. 5,130 చెల్లిం చాలి. కదిరి లేపాక్షి (కె - 1812) రకం విత్తనా నికి సంబంధించి 30 కేజీల 1 బ్యాగ్ పూర్తి ధర రూ. 2,610 ఉండగా, అందులో సబ్సిడీ 1,044 రూపాయలు పోగా రూ. 1,566 చెల్లించాలి. కదిరి లేపాక్షి (కె - 1812) రకం విత్తనానికి సంబంధించి 60 కేజీల 2 బ్యాగుల పూర్తి ధర రూ. 5,220 ఉండగా, అందులో సబ్సిడీ 2,088 రూపాయలు పోగా రూ. 3,132 చెల్లించాలి. 90 కేజీల 3 బ్యాగుల పూర్తి ధర రూ. 7,830 ఉండగా, అందులో సబ్సిడీ 3,132 రూపాయలు పోగా రూ. 4,698 చెల్లించాలని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వేరుశనగ కాయలు పొందాలని సూచించారు.

## పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్వాతి క్లినిక్ లో డాక్టర్ బుట్టి నాగభూషణ నాయుడు ఆధ్వ ర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా ఘనంగా నివాళులర్పించారు. వారు చేసిన సేవలను యువత, రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని, దేశం అభివృద్ధి చెందాలంటే ఇలాంటి గొప్ప నాయ కులని ఆదర్శంగా తీసుకొని జీవించా లని, ఉన్నతమైన విలువల తో కూడిన ఈ మహా నాయకుని సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, సంపంగి గంగరాజు, గడ్డం తేజేశ్వర్ రాయల్, జె. శ్రీనివాసులు, డి. అరవింద్ బాబు, పటాన్ బాబావలి, పల్లపు సాయికుమార్, ఎన్ నాగేంద్ర, డి.హరి ప్రసాద్, ఓబులేసు, వై రమేష్ రెడ్డి, డి. సురేందర్ రెడ్డి, జె. నరసింహులు, రమణ, వి ఈశ్వరయ్య, ఎం. సోమశేఖర్, జి. ప్రభాకర్, నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ముగిసే వరకు లూజుగా పెట్రోల్ అమ్మరాదు

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : ఎన్నికల కోడ్ ముగిసే వరకు పెట్రోల్ బంక్ యజమానులు ఎవరికి బడితే వారికి లూజుగా పెట్రోల్ విక్రయించకుండా జాగ్రత్తలు తీసుకోవా లని పట్టణ సీఐ కొండారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎన్నికల కోడ్ జూన్ 16 వరకు ఉంటుందన్నారు. అంతవరకు పెట్రోలు లూజుగా వాటర్ బాటిల్స్ లో కానీ, క్యాన్ లలో కానీ పెట్రోలు, డీజిల్ విక్రయించకూడదన్నారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు విక్రయించకుండా యజమానులు తమ సిబ్బందికి సూచించాలన్నారు. ఎవరైనా విధ్వంసక చర్యలకు కొందరు పాల్పడే అవకాశం ఉందని పెట్రోల్ బంక్ ల యజమానులు పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఆ విధంగా లూజు అమ్మకాలు జరిగినట్లు తెలిస్తే పెట్రోల్ బంకుల యజమానులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## జిల్లాలో 24 మండలాల్లో 450.2 మి.మీ వర్షపాతం

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : జిల్లాలో 32 మండలాలకు గాను 8 మండలాలు మినహా మిగిలిన 24 మండలాల్లో 450.2 మి.మీ వర్షపాతం నమోదు అయింది. శనివారం రాత్రి కురిసిన వర్షంతో రైతులు ఖరీఫ్ సీజనుకు పొలాలు దుక్కి దున్ని చదువు చేయడానికి వీలు కలిగింది. సాధారణంగా జూన్, జులాయి నెలలో ఖరీఫ్ పంటలు సాగు చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని ఈసారి సకాలంలో వర్షాలు కురియడం మంచి పరిణామమని రైతులు చెబుతున్నారు. రాత్రి కురిసిన వర్షాలకు దుక్కి దుల్లడానికి అనుకూలమన్నారు. రామగిరి లో అత్యధికంగా 64.2 మి.మీ, అమలాపురం లో 39.8, బుక్కపట్నంలో 38.4, లేపాక్షి 32.8, నల్ల చెరువు 28.4, బత్తలపల్లి 27.8, సోమిందేపల్లి 24.4, గాండ్లపెంట 22.6, పుట్టపర్తి 20.6, కదిరి 16.4, మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. తాడిమర్రి మండలంలో అతి స్వల్పంగా 2.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

## విత్తన కాయల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి

**– వ్యవసాయ అధికారి షాదాబ్**

తలుపుల, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా ఉన్న రైతాంగానికి ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి సబ్సిడీతో విత్తన వేరుశనక్కాయలను అందిస్తున్నట్లు వ్యవసాయ అధికారి షాదాబ్ తెలిపారు. అందుకోసం ఈనెల 20వ తేదీ నుంచి ఆయా రైతు భరోసా కేంద్రాలలో రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏవో సూచించారు. ఏవో మాట్లాడుతూ ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, మొబైల్ తీసుకుని వెళ్లాలన్నారు. 30 కేజీల ఒక బ్యాగు ధర రూ. 1710లు, రెండు బ్యా గుల ధర రూ. 3420 మూడు బ్యాగు ల ధర రూ. 5130 రూపా యలు చెల్లించాలన్నారు. రైతు యొక్క భూ విస్తీర్ణాన్ని బట్టి 40 శాతం సబ్సిడీ తో అర్థఎకరా వున్న రైతు లకు ఒక బ్యాగు, ఒక ఎకరా ఉన్న రైతులకు రెండు బ్యాగులు ఎకరం పైన ఉన్న రైతు లకు మూడు బ్యాగు లు అందించడం జరు గుతుందన్నారు. వేరుశనగ పంట సాగు చేసే ప్రతి రైతు అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవా లని రైతులను కోరారు.

## ఘనంగా సుందరయ్య వర్ధంతి




పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :పుట్టపర్తి సిపిఎం కార్యాలయంలో ఎర్రదొర 'సుందరయ్య' చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎం ఇంతియాజ్ , సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈఎస్ వెంకటేష్ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య నిజాయతీకి మారుపేరుగా ఉదహరించే మహానాయకులలో ఒకరన్నారు. ఈయన 1913లో నెల్లూరు జిల్లా అలగానిపాడులో జన్మించారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలుకెళ్లారని, కమ్యూనిస్టు పార్టీలో చేరి నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడారని ప్రజాసేవకు నిబద్ధుడై పిల్లల్ని సైతం కనలేదు. చట్టసభలకు కూడా సైకిల్పై వెళ్లిన నిరాడంబరుడు. నిస్వార్థంగా ప్రజాసేవ చేసి చరిత్ర పుటల్లో నిలిచిన ఈ ఎర్రసూరీడు 1985 మే 19న అస్తమించడం జరిగిందన్నారు. ఈయన ఆశయాల కోసం నిరంతరం కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలొ పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర, బ్యాల్లా అంజి, యస్ ఎఫ్ ఐ నాయకులు పవన్, ముత్యాలు, శ్రావణి గంగుల సిద్దూ తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని మరువ కొమ్మ కాలనీకి చెందిన వడ్డే వినోద్ కుమార్ అనే వ్యక్తి ఆదివారం ఉదయం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న అతను శనివారం ఇంట్లో తన కుటుంబంతో కలిసి నిద్రించాడు. అయితే ఉదయం గమనించిన కుటుంబ సభ్యులు ఇంట్లో ఫ్యాన్ కు ఉరేసుకొని మృతి చెందినట్లు గుర్తించారు. దీంతో సమాచారాన్ని పోలీసులకు అందించగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహా న్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని మార్చురీకి తరలిం చారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసుల కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# నేటి నుంచి పెన్నోహోబిలం బ్రహ్మోత్సవాలు




శ్రీ లక్ష్మీ నరసింహస్వామి మూల విరాట్, భక్తులకు ఆకర్షణగా వెలసిన ఉగ్ర నరసింహ స్వామి

ఉరవకొండ, మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు మే నెల 20అనగా నేటి నుంచి 31 వరకు 12 రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆలయ కార్యనిర్వాహ ణాధికారి బ్రహ్మోత్సవాలకు సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మే 20న సోమవారం శ్రీవారి ఉత్సవ మూర్తులు ఆమిద్యాల నుంచి పెన్నహోబిలం ఆలయానికి విచ్చేయుట, 21వ తేదీన త్రయోదశి మంగళవారం ఉదయాన్నే సుప్రభాత సేవ, మహాభిషేకం, అలంకరణ, ధ్వజారోహణం, బలిహరణ, మంగళ హారతి, రాత్రి స్వామివారి ప్రాకారోత్సవం, 22న సింహ వాహనోత్సవం, రాత్రి చంద్రప్రభ వాహనోత్సవం, 23న గోవాహనోత్సవం, రాత్రి శేష వాహనోత్సవం, 24న హంస వాహనోత్సవం, 25న హనుమంత వాహనోత్సవం, 26న గరుడ వాహనోత్సవం, స్వామివారి కల్యాణోత్సవం, 27న సూర్య ప్రభ వాహనోత్సవం, రాత్రి ఐరావత వాహనోత్సవం, మే 28 పంచమి మంగళవారం బ్రహ్మ రథోత్సవం, 29న అశ్వ వాహనోత్సవం, 30న బహుళ సప్తమి గురువారం ఉదయం వసంతోత్సవం, రాత్రి ధ్వజ అవరోహణం, శయనోత్సవం, 31 బహుళ అష్టమి శుక్రవారం ఉత్సవ విగ్రహాలను పెన్నహోబిలం నుంచి ఆమిద్యాలకు వెళ్ళుటతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

ఉత్సవాలకు లక్షల సంఖ్యలో వచ్చే భక్తులు ఎలాంటి అవస్థలు పడకుండా ఆలయ అధికారి అన్ని ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటున్నారు. తాగునీరు, చలువ పందిళ్లు, దర్శన ఏర్పాట్లు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక బద్ధంగా ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నట్లు ఆలయ అధికారి తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, పుట్టపర్తి రూరల్, కొత్త చెరువు

# అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే నిర్వహించటం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ఆవరణలో జిల్లా లెప్రసి, ఎయిడ్స్ , క్షయ నియంత్రణాధికారి డాక్టర్. అనుపమ జేమ్స్ ఆద్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా హెచ్ఐవితో మరణించిన వారికి సంఘీభావం తెలిపేందుకు, హెచ్. ఐ. వి. తో జీవిస్తున్న వారి పట్ల వివక్షను రూపుమాపేందుకు, హెచ్. ఐ. వి./ ఎయిడ్స్ నివారణ కొరకు అందుబాటులో ఉన్న సేవల గురించి అందరికీ అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణాధికారి డాక్టర్. అనుపమ జేమ్స్ మాట్లాడుతూ హెచ్. ఐ. వి. తో జీవిస్తున్న వారి పట్ల వివక్ష చూపరాదని, వారి పట్ల ప్రేమ ఆదరణ చూపాలని తెలిపారు.

జిల్లాలో హెచ్. ఐ. వి. కౌన్సిలింగ్, చికిత్స , ఇతర పరీక్షలు ఉచితంగా అందచేస్తున్నామని తెలిపారు. హెచ్ ఐవితో జీవిస్తున్న వారి పట్ల ఎవరైనా




వివక్ష చూపిన ట్లయితే హెచ్. ఐ. వి./ఎయిడ్స్ చట్టం – 2017 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకొనేందుకు అవకాశం ఉందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ డి. పి. యం. వెంకట రత్నం, సూపర్వైసర్ రమణ, నాగన్న, సత్యనా రాయణ, ఎయిడ్స్ నియంత్రణ విభాగం సిబ్బంది నారాయణ స్వామి, మురళి, ఐ. సి. టి. సి కౌన్సిలర్ సుబ్బరెడ్డి, అనంత నెట్వర్క్ రామాంజనేయులు, నెట్వర్క్ సిబ్బంది ఈశ్వరయ్య, రాంబాబు, లింక్ వర్కర్ రమేష్, స్వచ్ఛంద సంస్థ నరేష్, భాస్కర్ వారి సిబ్బంది, షేర్ ఇండియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన మాజీ మంత్రి పరిటాల సునీత..



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**
నగరంలోని జేఎన్టీయూలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ లను రాష్ట్ర మాజీ మంత్రి పరిటాల సునీత ఆదివారం పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పరిస్థితిపై ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అనంతరం ఈవిఎం లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పరిస్థితిపై ఆమె ఆరా తీశారు. రాంగ్ రూమ్ ల వద్ద ఏర్పాటు చసిన భద్రత తదితర అంశాలను ఆమె పరిశీలించారు.




## తెలంగాణ ఎంసెట్ ఫలితాలలో విద్యార్థుల ప్రతిభ

తాడిపత్రి మేజర్ న్యూస్: పట్టణంలోని యల్లనూరు రోడ్డు జయ నగర్ కాలనీ ఏడవ అడ్డరోడ్డులో ఉన్న శ్రీ విశ్వ విజేత కోచింగ్ సెంటర్ విద్యార్థులు తెలంగాణ ఎంసెట్ ఫలితాలలో సత్తా చాటారని శ్రీ విశ్వ విజేత కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ కందుల నరేష్ కుమార్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ




ఎంసెట్ ఫలితాలలో తమ కోచింగ్ సెంటర్ విద్యార్థులు కె. సాయి హనీష్ రెడ్డి 81వ ర్యాంకు, ఎస్. చక్రధర్ రెడ్డి 750వ ర్యాంకు సాధించాడన్నారు. తమ విద్యార్థులు తమ కోచింగ్ సెంటర్ కు, వారి తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టినందుకు అభినందనలు తెలిపారు.

## 21న ఇప్పేరు పెద్దమ్మతల్లి దేవర మహోత్సవం

కూడేరు మేజర్ న్యూస్ : ఈనెల 21వ తేదీన మండల పరిధిలోని ఇప్పేరు గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవర మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తెలిపారు. మంగళవారం ఉదయం ఏడు గంటలకు గంగపూజ, 8:30 గంటలకు పందిరి పూజ, సాయంత్రం 6:30 గంటలకు జల్ది కార్యక్రమం ఉంటుందన్నారు. మంగళవారం రాత్రి 1:15 నిమిషాల నుంచి 2.45 గంటల వరకు పెద్దమ్మతల్లి దేవరపోతు బలి కార్యక్రమం అనంతరం మద్దికేర మద్దమ్మ దేవతకు పోతుబలి కార్యక్రమం ఉంటుందన్నారు. అలాగే గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆసాదుల వారిచే పెద్దమ్మ కథ చెప్పబడుతుందని పేర్కొన్నారు. కావున గ్రామ ప్రజలు బంధుమిత్రులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని గ్రామ పెద్దలు కోరారు.